నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
సోమవారం 09, అక్టోబర్ 2023 | పేజీలు: 04



సేంద్రియ వ్యవసాయంపై

# విద్యార్థులకు అవగాహన

3

## బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే

# యాదవుల సంక్షేమం

- రూ.5లక్షల కోట్లతో గొర్రెల పంపిణీ పథకం అమలు
- పదవుల్లో రాజేందర్ యాదవ్‌కు సముచిత గౌరవం
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు



**తొర్రూర్, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 08:**

యాదవుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని, బీఆర్ఎస్ పాలనలోనే యాదవులకు తగిన గుర్తింపు లభించిందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు.యాదవ సంఘం రాష్ట్ర నాయకుడు, రియల్టర్ బొమ్మన బోయిన రాజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో యాదవ సింహ గర్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముందు పాల కేంద్రం నుంచి బస్టాండ్ వరకు వందల వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎల్‌వైఆర్ గార్డెన్‌లో నిర్వహించిన యాదవ సింహ గర్జన సభలో బొమ్మన బోయిన రాజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆయన అనుచరులు వందల సంఖ్యలో మంత్రి మిగతా 2లో..



## సుస్థిర పాలన, సుస్థిర ప్రభుత్వం ఉంటేనే

# అభివృద్ధి సాధ్యం

- నియోజకవర్గంలో 400 అంగన్వాడీ కేంద్రాలకు 4కుర్చీలు, ఒక టేబుల్ పంపిణీ
- అంగన్వాడీలను ఆదుకున్నది రాష్ట్ర ప్రభుత్వమే
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజ్

2వ పేజీలో..

# రేపు అచ్చంపేటకు మంత్రి కేటీఆర్

- కొండనాగుల గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు

2వ పేజీలో..



# బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే యాదవుల సంక్షేమం





(మొదటిపేజీ తరువాయి..)

సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. 76 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో ఏ ప్రభుత్వం గుర్తించని యాదవులను ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తించి ఎన్నో విధాలుగా వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. రాజకీయంగా, సామాజికంగా తెలంగాణలో యాదవులకు ప్రత్యేక గుర్తింపు లభించిందని చెప్పారు. చరిత్రలో ఎన్నడూలేని విధంగా యాదవుల్లో ఐదుగురికి శాసనసభ్యులుగా, ఒకరికి రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. సంక్షేమ భవనం నిర్మాణం కోసం కోకాపేటలో రూ. 250 కోట్ల విలువ కలిగిన 5 ఎకరాల భూమిని ఇవ్వడంతోపాటు, నిర్మాణానికి రూ.5 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. బడుగు, బలహీనవర్గాల పిల్లల విద్య కోసం రాష్ట్రంలో 200 గురుకుల పాఠశాలలు నిర్మించి ఉచితంగా విద్య, పుస్తకాలు, దుస్తులను అందిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని యాదవులు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని కోరారు. యాదవులను ప్రోత్సహించేలా 75 శాతం సబ్సిడీపై గొర్రెలను అందిస్తున్నది ఒక్క తెలంగాణ ప్రభుత్వమని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులు త్వరగా డీడీలు చెల్లిస్తే వారికి గొర్రెల యూనిట్లు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ యాదవ సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యతనిచ్చారని తెలిపారు. యాదవుల అభివృద్ధికి సీఎం కేసీఆర్ దేశంలోనే ఎక్కడాలేని విధంగా రూ.5 లక్షల కోట్లతో గొర్రెల పంపిణీ పథకాన్ని చేపట్టారని తెలిపారు.



ఇందులో గొల కురుమలకు రూ.4 లక్షల యూనిట్లు 84 లక్షల గొర్రెలు రెండేండ్ల కాలంలో అందజేశామని పేర్కొన్నారు. రాజేందర్ యాదవ్‌కు త్వరలో సముచిత పదవి కేటాయించి గౌరవిస్తానని హామీనిచ్చారు.



బీరప్ప గుడి నిర్మాణానికి రూ. 10 లక్షలు, గంగమ్మ గుడి నిర్మాణానికి రూ. 10 లక్షల కేటాయిస్తున్నట్లు మంత్రి హామీని ఇచ్చారు. పట్ట ణంలోని బీరప్ప గుడికి నగదు రూ.2 లక్షలు అందజేసి, మహబూబాబాద్ రోడ్డులో అయ్యప్ప స్వామి గుడికి రాజేం దర్ యాదవ్ గతంలో 16 లక్షల విలువగల భూమిని విరా ళంగా అందించగా సదరు భూపత్రాలను మంత్రికి అంద ేజేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ రైతు బంధు జిల్లా సమితి సభ్యుడు కిషోర్ రెడ్డి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్, కౌన్సిలర్ దొంగరి రేవతి, నాయకులు గుండాల నర్సయ్య, దొంగరి శంకర్, ముద్దసాని సురేష్, మణిరాజ్, తూర్పాటి రవి, కొలుపుల మల్లయ్య యాదవ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రేపు అచ్చంపేటకు మంత్రి కేటీఆర్



**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ అక్టోబర్ 8:**

ఈ నెల 10వ తేదీన ఉదయం 9:00 గంటలకు అచ్చంపేటకు మంత్రి కేటీఆర్ రానున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొండనాగుల గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం మజీద్ కమ్యూనిటీ హాల్, ఆంజనేయ కమ్యూనిటీ హాల్, చెన్నకేశవ ఆలయ ప్రహరి గోడ మరియు మైనార్టీ స్మశాన వాటిక ప్రహరి గోడ నిర్మాణాలకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు శంకుస్థాపన మరియు ఉప్పునుంతలలో నిర్మించిన 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవం అనంతరం అచ్చంపేట పట్టణంలోని అటవీ శాఖ కార్యాలయ సమీపంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ వస్తున్నారన్నారు. అచ్చంపేట నియోజకవర్గ ప్రజలు, రైతులు, యువకులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. నియోజకవర్గం నుండి అన్ని మండలాల ప్రజలు బిఆర్ఎస్ పార్టీ నేతలు, మహిళలు అధిక సంఖ్యలో రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరుణ నరసింహారావు, గ్రామ సర్పంచ్ రేవతి, గ్రామ డిప్యూటీ సర్పంచి యూసుఫ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు సుదర్శన్ రావు, చంద్రమోహన్ యాదవ్, రామస్వామి గౌడ్, చింత చందు, నారాయణ గౌడ్, రేవల్లి జగదీష్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.





## సుస్థిర పాలన, సుస్థిర ప్రభుత్వం ఉంటేనే

# అభివృద్ధి సాధ్యం

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ అక్టోబర్ 8:**

సుస్థిర పాలన, సుస్థిర ప్రభుత్వం ఉంటేనే రాష్ట్ర, దేశ అభివృద్ధి సాధ్యమవుతుందనీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. ఆదివారం అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అచ్చంపేట నియోజకవర్గ వ్యాప్తంగా 400 అంగన్వాడి కేంద్రాలకు 4కుర్చీలు, ఒక టేబుల్ చొప్పున ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీలకు తెలంగాణ ప్రభుత్వం మధ్యాహ్నం భోజనంతో పాటు ఇతర సౌకర్యాలను కల్పిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అంగన్వాడీ టీచర్లు, సిబ్బందికి జీతభత్యాలు సీఎం కేసీఆర్ మంత్రి పెంచారని, వారి బాగోగులను పట్టించుకున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మనోహర్, మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహగౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అరుణ, పదర జడ్పిటిసి రాంబాబు నాయక్, నాయకులు రాజేశ్వర్ రెడ్డి, సిడిపిఓలు దమయంతి, లక్ష్మి, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# సీఎం కేసీఆర్ హయాంలోనే

# పల్లెల సమగ్రాభివృద్ధి




- పల్లె ప్రగతితో గ్రామాల్లో సమూల మార్పులు
- కాంగ్రెస్ నేతల గారడీ మాటలు నమ్మొద్దు
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు

తొర్రూర్, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 08:

సీఎం కెసిఆర్ పాలనాదక్షతతో తెలంగాణ పల్లెలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో రూ.25 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని గ్రామ సర్పంచ్ శీలం లింగన్న గౌడ్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ఆవిర్భావం జరిగిన వెంటనే దశాబ్దాల తరబడి ప్రజలను పీడిస్తున్న అనేక గడ్డు సమస్యలను ప్రభుత్వం శాశ్వతంగా పరిష్కరించిందని అన్నారు. అస్తవ్యస్తంగా తయారైన గ్రామీణ ప్రాంతాల్లో సంపూర్ణ పరివర్తనను సాధించేందుకు పల్లె ప్రగతి పేరుతో సమగ్ర ప్రణాళిలను ప్రవేశపెట్టిందని తెలిపారు. గ్రామపంచాయతీ భవనాలు లేని గ్రామాల్లో ఒక్కో పంచాయతీ భవనానికి రూ 25లక్షలు వెచ్చిస్తూ అధునాతన సౌకర్యాలతో నిర్మించామన్నారు. వీటిలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, స్టోర్‌రూం, సమావేశమందిరం, కంప్యూటర్ గది, మల్టీపర్పస్‌రూం, మరుగుదొడ్ల వంటి సౌకర్యాలతో కొత్త భవనాలు రూపుదిద్దుకున్నాయన్నారు. గతంలో మూడు నాలుగు గ్రామాలకు కలిపి ఒక కార్యదర్శి ఉంటే గొప్ప అని, తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి ఒక కార్యదర్శిని నియమించిందన్నారు. పారిశుద్ధ్య నిర్వహణకు, మొక్కల పెంపకానికి కావాల్సిన సాధనాలను సమకూర్చిందని, తెలంగాణలోని ప్రతి గ్రామం ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్‌ను కలిగి ఉందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకూ ఈ రకమైన వసతులు లేవని, గ్రామ, పట్టణ పరిపాలనను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ప్రభుత్వం లోకల్ బాడీ కలెక్టర్లను కూడా నియమించిందన్నారు. ఈ చర్యల ఫలితంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలు కొత్తరూపును సంతరించుకున్నాయన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా పల్లెలు, పట్టణాలలో పరిశుభ్రత, మంచినీటి వసతి, చెట్ల పెంపకం, అంతర్గత రహదారుల నిర్మాణం, మురుగుకాల్వల నిర్వహణ, హరితహారం, వైకుంఠధామాలు, రైతు కేంద్రాలు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోగలిగామన్నారు. ఉత్తమ పంచాయతీలకు ఉండవలసిన అన్ని అర్హతలు మనం కల్పించుకోగలిగామన్నారు. అన్ని పనులు చేసిన బీఆర్ఎస్ కావాలో... గారడీ మాటలు చెప్పే కాంగ్రెస్ కావాలో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. సంక్రాంతికి గంగిరెద్దుల వాళ్లు వచ్చినట్లుగా కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో తిరుగుతున్నారని, వారికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఓ హరిప్రసాద్, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, ఉప సర్పంచ్ వెంకన్న, ఎంపీఓ గౌస్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్, పీఆర్ ఏఈ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో రైతే రాజన్నారు..

# ఆకలి గోసగా మిగిలింది

- పత్తికి మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవాలి
- టీడీపీ నేత మోపతయ్య డిమాండ్

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్) చారకొండ వెంకటేష్ అక్టోబర్ 7:

తెలంగాణ రాష్ట్రంలో రైతే రాజులు ప్రభుత్వ ప్రభుత్వం ప్రగడ్బలు చెప్పుకుంటుందని రైతులు ఆకలి గోసగా అల్లాడుతున్నారని, తక్షణమే పత్తి రైతులకు క్వింటాలుకు రూ. 11 వేలు మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించి వారిని ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ అచ్చంపేట నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ మోపతయ్య డిమాండ్ చేశారు. ఆదివారం అచ్చంపేట మండలంలోని దేవుల తండా, మన్నె వారి పల్లి, గ్రామాలలో వ్యవసాయ పొలంలో పత్తి పంటలను పరిశీలించి రైతులతో ముఖాముఖిగా మాట్లాడడం జరిగింది. రైతులను పంటలు ఎలా ఉన్నాయని వారిని అడగ ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా లేనందున వేసిన పంటలలో పూర్తి నష్టపోయామన్నారు. వేసిన పంటకు పెట్టుబడి కూడా రావడం లేదని రైతు ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు ఎకరాలలో పత్తి వేస్తే కనీసం పెట్టుబడి, కూలీలకు సరిపోను కూడా వెళ్ళలేదని రైతు తెలిపాడు. అనంతరం మోపతయ్య రైతులకు మనోధైర్యం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రైతును రాజు చెయ్యడమే లక్ష్యంగా. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. చెప్పుకోవడమే తప్ప ఏనాడు రైతులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా పత్తి రైతులను మద్దతు ధర రూ. 11 వేలు కల్పించి వారిని అన్ని విధాలుగా ఆదుకునే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వేసిన పంటలకు పెట్టుబడులు ఎల్లడం కష్టంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి ఏర్పడిందని రైతుల ఆవేదనను అర్థం చేసుకొని ప్రభుత్వం ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెబ్బేటి నిరంజన్, ఉప్పునుంతల మండల పార్టీ అధ్యక్షుడు కాశన్న, సందూరి శీనయ్య, ఆంజనేయులు, అశోక్, వీరయ్య, రైతులు అంజమ్మ, సక్రి, చిన్న అంజమ్మలతో పాటు పాల్గొన్నారు.



# సేంద్రియ వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన



మెదక్ (భామిని రఘుపతి), నేటి ఫోకస్‌న్యూస్-అక్టోబర్ 8:

బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కంది మండలం, కాశిపూర్, స్కూల్స్‌లో విదర్థుల కు సేంద్రియ వ్యవసయంతో పండించిన కూరగాయల ను ఆహారంగా అందించాలని సాగు నిమిత్తం పాఠశాల ప్రాంగణంలో పాలి హౌస్ నిర్మించి 20 రకాల కూరగాయలమొక్కలను కిచెన్ గార్డెన్‌లో ఏర్పాటు చేయడం జరిగింది.పాఠశాల ఆవరణంలో పండ్ల మొక్కల పెంపకం అవెన్యూ ప్లాంటేషన్, కార్యక్రమం చేపట్టారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాశిపూర్ సర్పంచ్ ఫరీద బేగం జావిద్ , కంది సర్పంచ్ మంజుల హాజరై మాట్లాడుతూ మొక్కలు మానవ జీవితంలో చాలా ప్రాముఖ్యమైనవి,చెట్ల వల్ల ప్రాణ వాయువు లభిస్తుంది. సమస్త మనకోటికి ఆహారం,కలప మొదలగునవి చెట్ల వల్లనే లభిస్తున్నాయి. పండ్ల చెట్లు ఇంటి పెరట్లో పెంచుకోవడం వల్ల రసాయనాలు లేని పండ్లు లభించుటఏ కాక ఖర్చు తగ్గుతుంది,అంతేకాక రైతులకు 0.20 గంటల విస్తీర్ణంలో పండ్ల తోటలు మరియు డ్రిప్ ఉచితంగా ఈవ్వబడుతుంది,మరియు రోడ్డుకు ఎరు వైపులా మొక్కలు నాటారు (అవెన్యూ ప్లాంటేషన్). ఈ కార్యక్రమానికి ఎంపీటీసీ భ్రమరాంబ,




ఉపసర్పంచ్ నాగరాజు, ప్రతినిధులు, బాల వికాస ప్రోగ్రాం మేనేజర్ తిరుపతి, సంస్థ ప్రతినిధులు శ్రీరామ్ విక్రమ్ రహేమాన్ రాజకుమార్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, గ్రామ వార్డ్ మెంబర్స్ దేవేందర్, మురళి కృష్ణ, అనీల్, ఫీల్డ్ అసిస్టెంట్ మహేశ్వరి, ప్రిన్సిపాల్ ఉష శ్రీ, కేజీబీవీ ప్రిన్సిపాల్ మీరా బాయి, ఉపాధ్యాయ బృందం ,గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# ఓబీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం

తొర్రూర్, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 08:

ఓబీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యమని అఖిల భారత అత్యంత వెనుకబడిన ప్రజల సునామీ పార్టీ జిల్లా అధ్యక్షుడు పంజాల యాకేందర్ గౌడ్ అన్నారు. మండలంలోని గుర్తూరు గ్రామంలో సునామీ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా యాకేందర్ గౌడ్ మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాయని తెలిపారు. ప్రధాన పార్టీలు బీసీలను ఓటర్లుగానే చూస్తున్నాయనే తప్ప వారికి జనాభా దామాషా ప్రకారం ఎంపీ ఎమ్మెల్యే సీట్లు కేటాయించడం లేదన్నారు. జనాభాలో బీసీల వాటా అత్యధికమని, ఆ ప్రజల సహకారంతో గద్దెనెక్కిన ప్రభుత్వాలు వారి ఆకాంక్షలను నెరవేర్చడం లేదన్నారు. వెనుకబడిన తరగతులకు అధికారం , ఆత్మగౌరవం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం కోసం అత్యంత వెనుకబడిన తరగతుల ప్రజల సునామీ పార్టీ చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు. బీసీల రాజకీయ చైతన్యం కోసం అత్యంత వెనుకబడిన ప్రజల పార్టీ జాతీయ అధ్యక్షుడు చీకటి భూపాల్ గౌడ్ పార్టీ స్థాపించారని తెలిపారు. అగ్రవర్ణాల ఆధిపత్యం లో ఉన్న పార్టీలు బీసీలను అణగదొక్కుతున్నాయని దుయ్యబట్టారు. దేశంలో ఓ బీసీలు రాజకీయ శక్తిగా ఎదుగుతున్నారని, వారిలో చైతన్యం కల్పించేందుకే సునామీ పార్టీ ఏర్పాటు చేశామని తెలిపారు. బీసీ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పార్టీలకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. రాజకీయాల్లో, సమాజంలో మార్పు కోసం ఓబీసీలు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి బొమ్మెర ఎల్లా గౌడ్, మండల అధ్యక్షుడు పంజాల సాయి నాయకులు మల్లయ్య, శ్రీధర్, అశోక్, ఉప్పలయ్య, సాయిమల్లు తదితరులు పాల్గొన్నారు.

